@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

COMPLIMENTARY COPY

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || గురువారం 22, ఫిబ్రవరి 2024 || పేజీలు: 04

## ప్రఖ్యాత న్యాయకోవిదుడు నారీమన్ మృతి



- సంతాపం తెలిపిన ప్రధాని మోడీ తదితరులు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-ఫిబ్రవరి21:

భారత ప్రఖ్యాత న్యాయనిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలి ఎస్ నారిమన్ (95) బుధవారం కన్ను మూశారు. ఢిల్లీలో ఆయన వార్ధక్యంతో మిగతా 2లో..

## వారంలో ఫ్రీ కరెంట్..
## రూ.500కే సిలిండర్



- సొంత నియోజకవర్గం కొడంగల్‌లో తొలిసారి పర్యటన
- రూ.4,369 కోట్ల విలువైన 20 అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మార్చి 15న రైతు బంధు, రైతు భరోసా అమలు చేస్తామని ప్రకటన
- రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం..

2

## వందేండ్ల భవిష్యత్‌కు ప్రణాళికలు

### పెట్టుబడులకు సర్కారు రక్షణ: సీఎం రేవంత్‌రెడ్డి



అభివృద్ధి మీదే ఫోకస్ పెట్టాం..
జహీరాబాద్‌లో నిమ్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..
ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్యలో డ్రైపోర్టులు
ఫార్మా విలేజ్‌లు డెవలప్ చేసి సౌకర్యాలు కల్పిస్తాం..
సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశంలో సీఎం రేవంత్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21:

**తెలంగాణ రాష్ట్ర వందేండ్ల భవిష్యత్‌ను** దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతామని అన్నారు. తమ ఫోకస్ అంతా అభివృద్ధిపైనే పెట్టామని అన్నారు. ఇందుకోసమే కేంద్ర మంత్రులతో భేటీ అయినట్టు చెప్పారు. రాష్ట్రంలో పెట్టబడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కొత్త ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. అలాగే ఏ స్థాయిలో ఉన్నవారైనా తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవచ్చన్నారు. వారి ఆలోచనలను కూడా అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అపారమైన అనుభవం ఉన్న పారిశ్రామిక వేత్తలు తమ మిగతా 2లో..

### ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

- కోస్గిలో రూ.4,369 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మహిళా సంఘాలతో ముఖాముఖిలో సిఎం రేవంత్

2



## ఆరు గ్యారంటీలపై స్పష్టత ఇవ్వండి

- నిధులు ఎలా సమకూరుస్తారో ప్రజలకు చెప్పండి
- ఆర్టీసీ బస్సులో ఫ్రీ జర్నీతో జీవితాలు మారవు
- మహాలక్ష్మి కింద 2500 ఎప్పుడు ఇస్తారు
- బిఆర్ఎస్ ఓడినా పెద్దగా నష్టం లేదు
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21:

ఆరుగ్యారెంటీలను ఎలా అమలు చేస్తారో..వాటికి నిధులు ఎలా సమకూరుస్తారో చెప్పాలని కేంద్రమంత్రి, బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ వద్ద ప్రణాళిక లేదన్నారు. ఈసందర్భంగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కీలక మిగతా 2లో..



## ప్రభుత్వాన్ని పడగొడతారా?

- టచ్‌చేసి చూడండి తెలుస్తుంది
- భువనగిరికి 200 కోట్లు ఇవ్వలేని అసమర్థుడు
- గడ్కరీని కలసి ఆర్ఆర్ఆర్‌కు నిధులు అడిగాం
- రాష్ట్రం కోసం ప్రధాని మోడీని కూడా కలుస్తాం
- కిషన్‌రెడ్డికి కోమటిరెడ్డి సవాల్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21:

ప్రభుత్వాన్ని పడగొడ్తమన్నట్టుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్ అయ్యారు. టచ్ చేసి చూడు.. నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. మిగతా 2లో..



## ఢిల్లీలో మరోమారు ఉద్రిక్తత

- రైతుల చలో ఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం
- చర్చలకు సిద్ధం అన్న కేంద్రమంత్రి అర్జున్ ముండా

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-ఫిబ్రవరి21:

హస్తినలో మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొంది. రైతుల చలో ఢిల్లీ ఆందోళన బుధవారంనుంచీ మళ్ళీ ప్రారంభం కావడంతో శంభు సరిహద్దుల వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సరిహద్దుల వద్ద మోహరించిన మిగతా 2లో..



## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నోటీసులు



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21:

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 28న విచారణకు హాజరు మిగతా 2లో..



## మేడారంలో భక్తుల కోలాహలం

- జంపన్న వాగులో పుణ్యస్నానాలు..

నేటి ఫోకస్ న్యూస్, ములుగు-ఫిబ్రవరి21:

**మేడారం జాతరకు వచ్చిన భక్తులతో** జంపన్నవాగు జన సంద్రమైంది. మేడారం వన దేవతల దర్శనానికి వచ్చిన భక్తులు మొదట జంపన్నవాగు వద్దకు చేరుకుని అక్కడ పుణ్య స్నానాలు ఆచరిం చారు. భక్తులతో జంపన్న వాగు ఇరువైపులా కిక్కిరిసిపోయింది. పుష్కలంగా నీరు ఉండడంతో కొంత మంది భక్తులు జంపన్న వాగులో, మరి కొంతమంది భక్తులు జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వద్ద స్నానాలు చేశారు. మిగతా 2లో..



## బస్ ఛార్జీలు యధాతథం

### ప్రత్యేక బస్సుల్లో అదనపు చార్జీలు లేవు: ఎండి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21:

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమక్క - సారక్క జాతర బుధవారం నుంచి ప్రారంభమైంది. మేడారం జాతరకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈనెల 18 నుంచి మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TELUGU TV

నేటి ఫోకస్ న్యూస్
గురువారం 22, ఫిబ్రవరి 2024

# ప్రభుత్వాన్ని పడగొడతారా?

(మొదటి పేజీ తరువాయి..)

బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భువనగిరి ఖిల్లా మీద రోప్ వేసుకుందామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని రూ. 200 కోట్లు అడిగితే కనీసం స్పందించలేదన్నారు. నాలుగేండ్ల నుంచి ఫైల్ దగ్గర పెట్టుకొని సొంత రాష్ట్రానికి కనీసం రూ. 200 కోట్లు తేలేని మంత్రి కిషన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కేబినెట్ లో ఉంటూ కనీసం రూ. 200 కోట్ల నిధులు ఇవ్వలేక పోయారని, తాము వెళ్లి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రూ. 3 వేల కోట్ల పనులు తెచ్చుకున్నామన్నారు. అభివృద్ధి పనుల కోసం అవసరమైతే ప్రధాన మంత్రిని కూడా కలుస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి రాలేదని అన్నారు. రెండు మూడు రోజుల్లో మరో రెండు హామీలను అమలు చేయబోతున్నామని చెప్పారు. ఎన్నికలకు ముందు మోదీ మాట్లాడిన స్పీచ్ ఆడియోలు తన వద్ద ఉన్నాయని, 20 కోట్ల ఉద్యోగాలిస్తానన్న ప్రధాని ఇచ్చారా.. అని ప్రశ్నించారు. బ్లాక్ మనీ తెస్తానన్నప్రధాని తెచ్చారా..ఓ వైపు ఢిల్లీలో రైతులు ధర్నా చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. రూ. 500 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ. 1200 చేరిందని అన్నారు. నమామి గంగాకు కేంద్రం రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసిందని, హైదరాబాద్ లోని మూసీకి నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేసుల నుంచి తప్పించుకునేందుకే బీఆర్ఎస్, బీజేపీతో లోపాయికారి ఒప్పందం చేసుకుందని విమర్శించారు. అందులో భాగంగానే కేసీఆర్ ఢిల్లీ వెళుతున్నారని అన్నారు. శత్రువైన మోదీ దగ్గరికి కేసీఆర్ వెళ్లిన కేటీఆర్ ను ఆశీర్వదించండి అని అడిగారంటే ఇద్దరి మధ్య దోస్తానా కుదిరినట్టేనన్నారు. తమ ఢిల్లీ పర్యటన విజయవంతం అయిందని... తెలంగాణ రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు నిధులు కేటాయిస్తానని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు రోడ్ల భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ పూర్తి అయితే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ 50 శాతం కవర్ అవుతుందని.. హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయిని అన్నారు. రైల్వే ప్రాజెక్టుకు కూడా హామీ ఇచ్చారని.. ఇక పనులు మొదలవుతాయని తెలిపారు. నల్గొండ రింగ్ రోడ్డుకు రూ.700కోట్లు ఇస్తామని అన్నారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు మోడీని ఇక్కడ తిడతారు అక్కడ కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భువనగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వమంటే ఇవ్వలేదని.. కిషన్ రెడ్డి తెలంగాణకు నిధులు తేలేని అసమర్థుడని వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి తమ ప్రభుత్వాన్ని కూలగొడతాం అంటున్నారని.. కాంగ్రెస్‌ను టచ్ చేస్తే అప్పుడు తామేంటో చూపిస్తామని హెచ్చరించారు. వచ్చే ఐదేళ్లలో తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ అపాయింట్ మెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగారని.. త్వరలో మోడీని కలుస్తామని చెప్పారు. సీఆర్ఎఫ్ కింద ప్రపోజల్ పంపామని.. రూ.800 కోట్లు విడుదల అవుతున్నాయని తెలిపారు. అవసరం లేకున్నా పంజాబ్, హర్యానాలో డబ్బులు ఖర్చు పెట్టి దుబారా చేశారని మండిపడ్డారు. కేఆర్ఎంబీ అంటే ఏంటిదో బీఆర్ఎస్ వాళ్లకు తెలియదన్నారు. కేఆర్ఎంబీకి రూ.200 కోట్లు, జీఆర్ఎంబీకి రూ.200కోట్లు మెయింటెనెన్స్‌కు ఇస్తామని చెప్పారన్నారు. నీళ్ల విషయంలో నల్లగొండను మోసం చేసినందుకు 11 చోట్ల ప్రజలు ఓడగొట్టారన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఒక్క సీటు గెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# మేడారంలో భక్తుల కోలాహలం

(మొదటి పేజీ తరువాయి..)

ఇసుక వేస్తే రాలనంత భక్త జనంతో జంపన్నవాగు ప్రాంతం సందడిగా మారింది. పుణ్యస్నానాలు ఆచరించిన వారు గద్దెల వద్దకు చేరుకునేందుకు కూడా బాగా సమయం పడుతోంది. క్యూలైన్లు కిక్కిరిసి పోయాయి. గంటల తరబడి క్యూలైన్లో నిలుచోవాల్సి వస్తోందని భక్తులు తెలిపారు. మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ మహా జాతర దృష్ట్యా ములుగు, భద్రాది కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో ఇసుక విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ తెలిపింది.

# లిక్కర్ కేసులో కవితకు మరోమారు నోటీసులు

**హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి21:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 28న విచారణకు హాజరుకావాలంటూ ఆ నోటీసుల్లో సీబీఐ పేర్కొంది.గతంలోని కవిత నుంచి వాంగ్మూలం రికార్డు చేయగా.. తాజాగా మరోసారి నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసుపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేతలు పలువురు ఇప్పటికే జైలు శిక్ష అనుభవిస్తున్నారు.

# ప్రఖ్యాత న్యాయకోవిదుడు నారీమన్ మృతి

(మొదటి పేజీ తరువాయి..)

తుదిశ్వాస విడిచారు. నారిమన్‌కు న్యాయవాదిగా 70 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. నారిమన్ 1950లో మొదట బాంబే హైకోర్టు నుంచి న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 1961లో సీనియర్ అడ్వకేట్‌గా ఎంపికయ్యారు. 70 ఏళ్ల పాటు న్యాయవాద వృత్తిని చేపట్టారు. 1972 లో సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. దీని తర్వాత ఆయన భారత అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. నారిమన్ తన విశేష కృషికి జనవరి 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూషణ్ అవార్డులు కూడా అందుకున్నారు. నారిమన్ సీనియర్ న్యాయవాదితో పాటు, 1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఉన్నారు. దీంతో పాటు అతను అంతర్జాతీయ స్థాయిలో కూడా పనిచేశారు. నారిమన్ 1989 నుంచి 2005 వరకు ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ వైస్-ఛైర్మన్‌గా ఉన్నారు. అతను 1995 నుంచి 1997 వరకు జెనీవాలోని ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ జ్యూరిస్ట్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. నారీమన్ మృతి పట్ల సుప్రీంకోర్టు న్యాయవాది, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ సంతాపం వ్యక్తం చేశారు. నారిమన్‌ను గుర్తు చేసుకుంటూ, 'మానవ తప్పిదాలకు గుర్రపు వ్యాపారం అనే పదాన్ని ఉపయోగించడం గుర్రాలను అవమానించడమేనని నారిమన్ అన్నారు' అని పేర్కొన్నారు. ఆయన చరిత్రలోని లోతైన రహస్యాలను ఆవిష్కరిస్తూ, మాట్లాడేటప్పుడు, వాటిని తన జ్ఞానంతో సాటిలేని విధంగా అనుసంధానించేవారని గుర్తు చేసుకున్నారు. దీంతో పాటు పలువురు ప్రముఖులు నారిమన్ మృతి పట్ల సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేస్తున్నారు. సీనియర్ న్యాయవాది ఫాలి ఎస్ నారిమన్ (95) మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్ (టీ)' వేదికగా స్పందించారు. అత్యుత్తమ న్యాయవాదులలో నారిమన్ ఒకరని మోదీ పేర్కొన్నారు.

# వందేండ్ల భవిష్యత్‌కు ప్రణాళికలు




(మొదటి పేజీ తరువాయి..)

అనుభవాన్ని రంగరించి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 2050 నాటికి మాస్టర్ ప్లాన్ ఫర్ తెలంగాణ తయారు చేస్తున్నామని, రాష్ట్రం మొత్తం సింగిల్ యూనిట్ గా ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ ఆలోచన అని చెప్పారు. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య డ్రైపోర్టులను ఏర్పాటు చేస్తామని, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయడంతో పాలు అక్కడ అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు ఇలా మౌలిక వసతులన్నీ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. డిఫరెంట్ ఇన్వెస్టర్లను క్లస్టర్లుగా విడగొట్టనున్నామని సీఎం చెప్పారు. జహీరాబాద్‌లో నిమ్స్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిదని, త్వరలో ఏర్పాటు చేయబోతున్నమని సీఎం చెప్పారు. ఇంజినీరింగ్ చదివిన వాళ్లు కూడా 15 వేలకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని, స్కిల్ విషయంలో ఎక్కడో గ్యాప్ ఉందని తాను భావిస్తున్నానని, దానిని పూర్తి చేయడానికి ప్రయత్నించాలని కోరారు. తాము ప్రారంభించబోయే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఇందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. ఆర్థిక ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా.. లాభదాయకంగా ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరాగాంధీ విధానపరమైన నిర్ణయం తీసుకుని ఐడీపీఎల్‌ను ప్రారంభించినందునే ఫార్మా రంగంలో హైదరాబాద్ మెరుగైన స్థితిలో ఉందన్నారు. పాలకుల నిర్ణయాలు, విధానాలు రాష్ట్ర ఆర్థిక పురోగతికి తోడ్పడతాయని చెప్పారు. అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) గురించి గతంలో మాట్లాడితే అవన్నీ అవసరమా అన్నారని.. ఇప్పుడు అదే హైదరాబాద్, తెలంగాణకు లైఫ్‌లైన్‌గా మారిందన్నారు.

## ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

**కొడంగల్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి21:** ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో తొలిసారి ఆయన పర్యటించారు. కోస్గిలో రూ.4,369 కోట్ల విలువైన 20 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అందులో ప్రధానమైనది రూ.2,945 కోట్లతో నిర్మించనున్న నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం. అనంతరం మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. వారితో ముఖాముఖిలో పాల్గొన్నారు. అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేస్తామని.. ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంటల కొనుగోళ్లు చేపడతామని సీఎం తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు పునరుద్దరిస్తామని చెప్పారు. ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంటల కొనుగోళ్లు చేస్తామని తెలిపారు. అనంతరం మెడికల్, నర్సింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, స్పీకర్ ప్రసాద్ కుమార్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎస్ శాంతి కుమారి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# వారంలో రూ.500లకే గ్యాస్ సిలిండర్..

**కోస్గి, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి21:** వచ్చే వారం రోజుల్లో రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుపై ఆదేశాలు జారీ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం హోదాలో తొలిసారి సొంత నియోజకవర్గం కోడంగల్‌కు రేవంత్ రెడ్డి బుధవారం నాడు వెళ్లారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నారాయణపేట జిల్లా కోస్గిలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ ప్రజలు గుండెల్లో హత్తుకుని ఆదరించడంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇక్కడ నిలబడగలిగా అన్నారు. నాడు పార్లమెంటులో నోరు లేక పోయినా.. పాలమూరులో ఊరు లేకపోయినా కేసీఆర్ ను గెలిపించారు.. ఈ సభా వేదిక నుంచి కేసీఆర్‌ను అడుగుతున్నా.. తెలంగాణకు రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న నువ్వు పాలమూరుకు చేసిందేంటని ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వని కేసీఆర్‌కు ఓట్లు అడిగే అర్హత లేదని, ప్రజలు ఛీకొట్టినా కేసీఆర్‌కు సిగ్గు రాలేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏం మొహం పెట్టుకుని పాలమూరు జిల్లాకు వస్తారు పాలమూరును ఎండబెట్టి.. కొడంగల్ ను పడావు పెట్టి ఎడారి చేశారంటూ మండిపడ్డారు. అతేగాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే జల దోపిడీ ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. బుధవారం కోస్గీ సభలో ఆయన మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ప్రకటించారు.

ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డిని ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఒక్క ప్రాజెక్టుగానీ, పరిశ్రమగానీ రాలేదన్నారు. అలాంటి పార్టీకి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. జిల్లాలో ఒక్క ఎకరానికి కేసీఆర్ నీళ్లివ్వలేదని.. ప్రజలకు క్షమాపణ చెప్పే ఓట్లడగాలన్నారు. మరికొద్ది రోజుల్లో రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీ హామీలను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో 14 ఎంపీ సీట్లను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలే అని విమర్శించారు. వేల కోట్లు రూపాయలు కాంట్రాక్టర్ల దగ్గర నుంచి కమిషన్లుగా తీసుకున్నారని చెప్పారు. పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. కొడంగల్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. వారం రోజుల్లోనే రూ.500కు గ్యాస్ సింలిండర్ అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు అమలు చేసే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్ త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనే రైతు రుణమాఫీ కూడా చేపడాతామని తెలిపారు. రైతుభరోసాను పది రోజుల్లో అర్హులం దరికి వేస్తామని చెప్పారు. గతంలో మహబూబ్ నగర్ కు వలస వచ్చి ఎంపీగా పోటీ చేసిన కేసీఆర్ ఇక్కడి ప్రాంతానికి అన్యాయం చేశారని చెప్పారు. ఉమ్మడి పాలన కంటే రాష్ట్రం వచ్చాకే ఎక్కువ అన్యాయానికి గురయ్యామని అన్నారు. చిన్నా రెడ్డి ప్రారంభించిన తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దూరారని విమర్శించారు. రోజా పెట్టిన రాగి సంకటి తిని రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ను ఛీ కొట్టిన సిగ్గురాలేదని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ పాలమూరులో సభ పెట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ హోదా ప్రకటిస్తామని చెప్పి ఎందకు చేయలేదని ప్రశ్నించారు. నలుగురు బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి ఉండి ఈ రాష్ట్రానికి ఏం తెచ్చారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే అని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇంకా కాంగ్రెస్ పార్టీ యుద్ధం ముగియలేదని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు వచ్చేల కార్యకర్తలు పని చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి తొలి అభ్యర్థిని ప్రకటించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డిని ప్రకటించారు. వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే దేశ స్థాయిలో తెలంగాణ గొప్పతనం తెలుస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలతోనే కాంగ్రెస్ యుద్ధం అయిపోలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లు గెలిస్తేనే కాంగ్రెస్ యుద్ధం గెలిచినట్లు అవుతుందని చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలన్నారు. వంశీ చంద్ రెడ్డి 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి 78 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొంది తొలిసారి శాసనసభలో అడుగు పెట్టారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యాడు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు.

# ఢిల్లీలో మరోమారు ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..)

వేలాదిమంది రైతులు బుధవారం ఉదయం ఒక్కసారిగా ముందుకు కదలడంతో వారిని ఆపేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. రైతులు భారీయెత్తున పొ÷-లకెయినర్లు, బుల్ డోజర్లు, జేసీబీలతో ముందుకు కదులుతున్నారు. శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద 14వేల మంది రైతులు 1200 ట్రాక్టర్లు, 300 కార్లు, 10 మినీ బస్సుల్లో మోహరించారు. వీరిని అడ్డుకునేందుకు ప్రభుత్వం వేలాదిమంది పోలీసులను రంగంలోకి దింపింది. 23 పంటలకు ఎంఎస్పీ అమలు చేయాలని, కేంద్రం నల్లచట్టాల రద్దు సమయంలో ఇచ్చిన హామీలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై కేంద్రంతో చర్చలు జరిపిన రైతు ప్రతినిధులు బుధవారం ఉదయం 11 గంటల వరకు డెడ్ లైన్ పెట్టారు. అది దాటడంతో రైతులు చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఢిల్లీ సరిహద్దులోని శంభు వద్ద ముండ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రులతో రైతు నేతలు చర్చలు జరిపి, తమ ఆందోళనకు రెండు రోజులు విరామం ప్రకటించిన నేపథ్యంలో రైతులు పంజాబ్-హర్యానా జాతీయ రహదారిపై శంభు, ఖానౌరీ సరిహద్దులవద్ద వేల సంఖ్యలో వేచి చూస్తున్నారు. చర్చలు విఫలమయ్యాయనీ, తమ ఆందోళన కొనసాగుతుందనీ సోమవారమే రైతు నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాము శాంతియుతంగా ఢిల్లీలోకి ప్రవేశించాలని భావిస్తున్నా మనీ, తమను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి, తమకు అనుమతి ఇవ్వాలనీ రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ డల్లేవాల్ విజ్ఞప్తి చేశారు.

# బస్ ఛార్జీలు యధాతథం

(మొదటి పేజీ తరువాయి..)

25 వరకు ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించామని... ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయట్లేదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ విషయంపై టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. మేడారం జాతరకు ఆర్టీసీ 6000 ప్రత్యేక బస్సులు నడుపుతోందన్నారు. మేడారం జాతరలో 51 బేస్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చేటువంటి అవకాశం ఉందన్నారు. ఇందు కోసం ఈ జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చేటువంటి అవకాశం ఉన్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా కాజీపేట నుంచి కూడా బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు చెప్పారు. మేడారం జాతరకు మహాలక్ష్మి స్కీమ్ అమల్లో ఉంటుందన్నారు.

# ఆరు గ్యారెంటీలపై స్పష్టత ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు రావని చెప్పారు. ఆరు గ్యారెంటీలు ఎప్పటి నుంచి అమలులోకి తీసుకొస్తారని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500 ఎప్పటి నుంచి ఇస్తారన్నారు. ఆరు గ్యారెంటీలు అయ్యేది కాదు.. పోయేది కాదని ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో ప్రజలకు చెప్పారా?.. ఆరు గ్యారెంటీలను ఎప్పటి నుంచి.. ఏరకంగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే బిఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణలు, ప్రత్యారోపణలు చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ఛార్జిషీట్ ప్రకటించింది. ఛార్జిషీట్ల ఆధారంగా కేసులు ఎందుకు నమోదు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఛార్జిషీట్ నిజమైతే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు ఎందుకు లేవని ఆయన అడిగారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకటే.. రెండు కుటుంబ పార్టీలేనని కిషన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తో పోటీ పడాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో పోటీకి ఎలాంటి అజెండా లేదని చెప్పారు. బిఆర్ఎస్ ఒక్క సీటు రాకున్నా జనానికి వచ్చే నష్టం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ లో అన్ని ఎంపి సీట్లు గెలుస్తున్నామని ఆయన వెల్లడిచారు. కర్నాటకలో 25 సీట్లు బిజెపి గెలవబోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 3-4 సీట్లు గెలిచినా రాష్ట్రానికి ప్రయోజనం ఉండదని చెప్పారు. మోడీని మరోసారి ప్రధాని కాకుండా ఎవరూ ఆపలేరని కిషన్ రెడ్డి జోస్య చెప్పారు. తెలంగాణలో అత్యధిక సీట్లు బిజెపి గెలవకుండా ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. అలవికాని హామీలిచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. సోనియా కుటుంబానికి సేవ తప్ప.. హామీల అమలుపై కాంగ్రెస్ కు దృష్టి లేదని చెప్పారు. హమీలు నెరవేర్చడానికి ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణకు సంబంధించినవి కావు.. దేశానికి సంబంధించిన ఎన్నికలని అన్నారు. ప్రజలంతా నరేంద్రమోదీని ఆశీర్వదించాలని కోరారు. మన పిల్లల కోసం, దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం మోదీని ఎన్నుకోవాలని సూచించారు. 2013లో తెలంగాణ సాధన కోసం ఇక్కడ నుంచే ప్రారంభించిన పోరు యాత్ర తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించింది. అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణలో కూడా మార్పు రావడమే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామన్నారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే.. ఇప్పుడు రాహుల్ గాంధీ తెలంగాణను దోచుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి వాడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్

ప్రభుత్వం రాహుల్ గాంధీకి ట్యాక్స్ కడుతుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదలకు 4 కోట్ల ఇండ్లు కట్టించిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే అవినీతి, కుంభకోణాలే ఉంటాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్? రెడ్డి విమర్శించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నరేంద్ర మోదీ దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో మోదీ ప్రభుత్వం అణచివేసిందన్నారు. పేద ప్రజల కష్టాల తీర్చడానికి నరేంద్ర మోదీ పని చేస్తున్నారని చెప్పారు. దేశంలో కరెంటు కోతలు, ఎరువుల కొరతలు లేవని కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అలివి కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి కరెంటు బిల్లులు కట్టొద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అతీగతీ లేదని విమర్శించారు. తాను రాగానే రైతులకు రుణమాఫీ, ఎకరానికి రూ.15,000, మహిళలకు రూ.2500 ఇస్తా అని చెప్పారు. మహాలక్ష్మీ లేదు.. మహారాజు లేదు.. వాళ్లు మాత్రం కుర్చీలో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ, అవినీతి, ప్రజలను మోసం చేసే పార్టీలని ఆరోపించారు.

# ఈనెల 24న మల్కాజ్‌గిరిలో విజయ సంకల్పయాత్ర ప్రారంభం

- వచ్చే పార్లమెంట్‌లో బిఆర్‌ఎస్‌తో పొత్తు లేకుండా బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుంది
- సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్




**ఫోకస్ న్యూస్ కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:** ఈనెల 24న మల్కాజ్ గిరి పార్లమెంటులో విజయసంకల్ప యాత్ర ప్రారంభమవుతుందని, రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ తెలిపారు. బుధవారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో మల్కాజ్ గిరి పార్లమెంట్ పార్టీ ఆఫీసులో, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ... కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణలో 17 అసెంబ్లీ స్థానాలలో, 17 గెలవాలని, గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలను తెలియజేస్తూ, బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, వాటన్నిటిని ప్రజలకు వివరిస్తూ విజయ సంకల్పయాత్ర కొనసాగుతుందని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.... పార్లమెంటు ఎంపీగా ఉండి రేవంత్ రెడ్డి ఏమి అభివృద్ధి చేయలేదని, పార్లమెంట్ లో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నో భూకబ్జాలు అక్రమాలు చేస్తే కూడా రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని, బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒకటేనని తెలిపారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఎవరితో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ స్టేట్ ఐటి కోఆర్డినేటర్ విజిత్ వర్మ, మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పప్పు పటేల్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ గౌడ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తాటిపాములలో సిసి రోడ్ల ఏర్పాటుకు రూ.34లక్షలు మంజూరు

- పనులు ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి 34 లక్షలు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో సిసి రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వాసుదేవ్ రెడ్డి, గ్రామస్తులు బోయ కురుమన్న రాజా గౌడ్ కృష్ణ కుమార్ రెడ్డి మద్దిలేటి వెంకటయ్య ఎల్ల స్వామి రంజిత్ కుమార్ బాలరాజు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రైతులపై పోలీసులు లాఠీచార్జి చేయడానికి ఖండించండి


- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్థం సైదులు



**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఫిబ్రవరి 21**

దేశానికి అన్నం పెట్టే రైతులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న విషప్రయోగం చేయడం చాలా దుర్మార్గం చర్య అని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్థసైదులు వారు అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో ప్రశాంతంగా రైతులు గిట్టుబాటు ధర కావాలని రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ధర్నా చేస్తున్న రైతులపై కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం భాష్పావాయువు లాఠీఛార్జి చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు ముక్తికంఠంతో ఖండించాలని వారు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతుల సమస్యలు పరిష్కరించాలని గిట్టుబాటు ధర కల్పించాలని ఎరువుల రేట్లు తగ్గించాలని చాలా ప్రజాస్వామ్యం యుతంగా ధర్నా చేస్తున్న రైతుల పైన మోడీ ప్రభుత్వం చాలా నిరంకుశంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు రైతులపై లాఠీచార్జి చేస్తూ ముల్లకంచెలతో దాడులు చేస్తుందని గుర్తు చేశారు.తక్షణమే రైతులపై లాఠీచార్జి ఆపాలని రైతులకి కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు రైతులపై ఈ విధంగానే కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తే రైతులతో కలిసి యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డి పేరిట ఫేక్ అకౌంట్



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేరిట సైబర్ నేరగాళ్లు ఫేక్ అకౌంట్ తెరిచి డబ్బులు అడుగుతున్నారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఎమ్మెల్యే పేరిట ఎవరికైనా డబ్బులు అత్యవసరం ఉందని మెసేజ్లు వచ్చినా స్పందించవద్దని సూచించారు. ఫేక్ అకౌంట్ తెరిచిన సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.



## అమ్మ భాష అమృతం



ఆచరణకు
సులువైనదిదితెలుగు
భాష ఆదరణకు
నెలవైనది మాతృ భాష
పర్యాటకులను
పరవశింప జేస్తున్నది
ప్రాచీన భాష
పరమపద సోపానాలతో,
పద విన్యాసాలతో
పండితులను పరమ
శ్రేష్ఠులను చేస్తున్నది
పావణమైన భాష
కృష్ణదేవరాయల పరిపాలన
చాకచక్యంతో కాకతీయ వీరుల విధి
నిర్వహణ నుండి నేటి వరకు
ప్రజ్వరిల్లుతున్న భాష
పసందైనా భాష, బహు పసందైన భావాలు
గల భాష
మది మదిలో మదిలే మధురమైన భాష,
మనసున్న ఆశ
తేనెకన్నా తీయనైనది తెలుగు వెలుగులు
విరజిమ్ముతూ తేజస్వి అయినది అమ్మ
భాష కాళోజిని కార్యోనుముఖుడిని
చేసింది, బాలుని బావోద్వేకుడిని
చేసింది బలమైన భాష, బహు తీపి భాష
విశ్వనాథ్ ను విశ్వక్సేనున్ని చేసింది
చిత్ర విచిత్రమైన భాష అవధులు లేని
ఆనందానికి జీవం పోసేది అద్భుతమైన
భాష అందుకే అయ్యింది అన్య
భాషలందు తెలుగు లెస్స అంతరంగంలోని
అణువణువును కదిలించే ఆకర్షనీయమైన
భాష బ్రహ్మర్షి విశ్వామిత్ర యాగ
నిర్వహణతో నందమూరి నాయకున్ని
విశ్వవిఖ్యాత నటసార్వభౌమగా దేదీప్య
మానున్ని చేసింది సంస్కృతి
సాంప్రదాయాలు గల భాష
అందుకే నిలువాలి గెలువాలి
అతిరథ మహారథుల కాంక్షలకనుగుణంగా
అఖండ జ్యోతి అయి తెలుగు
భాషాభిమానులందరి కనుసన్నల్లో
కదులుతూ ఉండాలి మెదులుతూ ఉండాలి
పవిత్రమైన భాష సంస్కృతి
సాంప్రదాయాలకు నిలయమై స్వాగత
తోరణమైన భాష సాటి లేని భాష 🙏
ఆ చంద్ర తారర్కమై వెలుగొందుతున్న
భాష నా భాష మనందరి హృదయాల్లో
మంచు గంధమై మంచులా కురుస్తుంది
మహిమాన్విత రూపమైన భాష మన
తెలుగు భాష
(అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ
శుభాకాంక్షలు తెలుపుకుంటూ...)
తెలుగు భాషాభిమానులందరికీ
నా ఈ చిరు కవిత అంకితం 🤝
నాల్లం శ్రీనివాస్ (కవి )

**చరవాణి సంఖ్య. 9949639860**
**మహానగరంలో న్యూస్ రిపోర్టర్**
**తొర్రూర్, మహబూబాబాద్.**



## అగ్నిప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ

- అన్ని విధాలా అండగా ఉంటామని హామీ

**నేటి ఫోకస్ న్యూస్, కరీంనగర్-ఫిబ్రవరి21:** అగ్ని ప్రమాదంలోసర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. కరీంనగర్లోని ఆదర్శనగర్‌లో మంగళవారం అగ్ని ప్రమాదంలో దాదాపు 21 పూరి గుడిసెలు దగ్ధమ య్యాయి. బుధవారం ఉదయం ఘటన స్థలాన్ని మంత్రి పొన్నం పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరు నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ÷-రమాదంలో బట్టలు, నిత్యావసర వస్తువులు, సర్టిఫికెట్లు దగ్ధం కావడం దురదృష్టకరమని తెలిపారు. వీరికి తాత్కాలికంగా భోజన వసతి, నివాసం ఉండేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వంతోపాటు పార్టీ తరఫున కూడా వారికి సామగ్రి అందిస్తామని చెప్పారు. కొద్ది రోజుల్లో వారికి శాశ్వతంగా కూడా గృహ వసతి కల్పిస్తామని పేర్కొన్నారు. రాజీవ్ స్వగృహతో పాటు వేరే చోట వారు నివాసం ఉండేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసు, స్థానిక కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో వస్త్ర దుకాణం దగ్ధం

**నేటి ఫోకస్ న్యూస్, జోగులాంబ గద్వాల-ఫిబ్రవరి21:** విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో వస్త్ర దుకాణం దగ్ధమైంది. ఈ సంఘటన బుధవారం గద్వాల పట్టణ పరిధిలోని చిన్న అగ్రహారం వద్ద చోటు చేసుకుంది. రూ.30 లక్షల వరకు సరుకులు మొత్తం కాలిబూడిదయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బట్టల షాప్ యజమాని చంద్రబాబుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే ఎంపీపీ విజయ్, వెంటనే జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, కౌన్సిలర్ శ్రీను, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్, రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ చొరవతో జైలునుంచి విముక్తి

- హత్య కేసులో విడుదలయిన ఐదుగురు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో ఓ హత్య కేసులో దుబాయ్‌లో జైలుశిక్ష అనుభవిస్తున్న ఐదుగురు తెలంగాణ వాసులకు విముక్తి లభించింది. నేపాల్‌కు చెందిన వాచ్‌మెన్ బహదూర్‌సింగ్ హత్య కేసులో ఐదుగురు సిరిసిల్ల వాసులకు జైలుశిక్ష పడింది. ముందుగా పదేళ్ల జైలుశిక్ష వేసిన దుబాయ్ కోర్టు ఆ తర్వాత 25 ఏళ్లకు వారి జైలుశిక్షను పొడిగించింది. ఇప్పటికే 18 ఏళ్ల జైలుశిక్ష అనుభవించారు. మరో ఏడేళ్లు శిక్ష అనుభవించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవ తీసుకున్నారు. నేపాల్‌కు వెళ్లి హత్యకు గురైన బహదూర్‌సింగ్ కుటుంబసభ్యులకు రూ. 15 లక్షల పరిహారం అందజేశారు. అనంతరం వారితో క్షమాభిక్ష పత్రం రాయించారు. అయితే మారిన నిబంధనల మేరకు హతుని కుటుంబం క్షమాభిక్ష పెట్టినా.. వారిని విడుదల చేసేందుకు దుబాయ్ కోర్టు అంగీకరించలేదు.దాంతో తెలంగాణవాసుల తరఫు న్యాయవాదులు అనారోగ్య కారణాలు చూపుతూ మరోసారి వారి విడుదలకు ప్రయత్నించారు. దాంతో అనారోగ్య కారణాల రీత్యా వారిని ఏడేళ్లు ముందుగానే కోర్టు విడుదల చేసింది. దాంతో వారు దుబాయ్ నుంచి సిరిసిల్లకు చేరుకున్నారు. 18 ఏళ్ల తర్వాత కుటుంబసభ్యులను కలుసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. దుబాయ్ లో జైలు శిక్ష అనుభవిస్తున్న ఐదుగురు తెలంగాణ వాసులకు విముక్తి లభించింది. హత్య కేసులో 18 ఏళ్లుగా దుబాయ్ లో సిరిసిల్ల వాసులకు జైలు శిక్ష పడింది. అనారోగ్య కారణాలు అంగీకరించి ఏడేళ్లు ముందే దుబాయ్ కోర్టు విడుదల చేసింది. దుబాయ్ నుంచి సిరిసిల్ల, రుద్రంగి, కొనరావుపేట వాసులు వచ్చేశారు. 18 ఏళ్ల తర్వాత కుటుంబసభ్యులను కలుసుకోవడంతో భావోద్వేగానికి లోనయ్యారు. కెటిఆర్ చొరవతోనే దుబాయ్ నుంచి వచ్చామని బాధితులు చెబుతున్నారు.

## ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన 12 మంది భారతీయులు

- వెంటనే వెనక్కి తీసుకురావాలని ఒవైసీ విజ్ఞప్తి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21:** ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన 12 మంది భారతీయులను తిరిగి వెనక్కు తీసుకురావాలని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి బజార్ ఘాట్ ప్రాంతానికి చెందిన మహమూద్ అస్ఫాన్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన 12 మంది లేబర్ పని కోసం గత ఏడాది గల్ఫ్ దేశానికి వెళ్లారు. అక్కడికి వెళ్లిన తర్వాత సెక్యూరిటీ లేబర్‌గా పనిచేస్తే ఎక్కువ జీతం వస్తుందని స్థానిక ఏజెంట్లు ఆశ చూపి రష్యాకు పంపించారు. అక్కడ రష్యన్ ఆర్మీలో సెక్యూరిటీ లేబర్‌గా పనిచేయించుకున్నారు. కాగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 31వ తేదీన రష్యన్ ఆర్మీతో కలిసి వారు ఉక్రెయిన్‌లోకి వెళ్లారు. ఆ తర్వాత వారి దగ్గర నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో బాధితుల కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. ఈ క్రమంలోనే తమ బిడ్డ ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన విషయాన్ని నాంపల్లికి చెందిన అస్ఫాన్ కుటుంబసభ్యులు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్లారు. వారిని వెనక్కి తీసుకురావాలని కోరారు. ఈ క్రమంలోనే స్పందించిన ఒవైసీ.. ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన 12 మంది భారతీయులను తిరిగి ఇండియాకు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కాగా, ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన 12 మంది భారతీయుల్లో తెలంగాణతో పాటు కర్ణాటక, గుజరాత్, యూపీ, జమ్ము కశ్మీర్‌కు చెందిన వారు ఉన్నారు.

## పార్క్ స్థలం కబ్జాపై సిజెకు చిన్నారుల లేఖ

- సుమోటోగా కేసు నమోదు చేసిన హైకోర్టు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21:** పార్క్ స్థలం కబ్జా చేశారంటూ తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు చిన్నారులు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. తాము ఆడుకునే పార్కు కబ్జాకు గురవుతుందంటూ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు చిన్నారులు లేఖ రాశారు. మొత్తం 23 మంది చిన్నారులు ఈ లేఖ రాశారు. చిన్నారుల లేఖను ప్రజాప్రయోజన వ్యాజ్యంగా హైకోర్టు స్వీకరించింది. ఆదిలాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పార్క్ స్థలం ఉంది. స్థానికంగా ఉన్న చిన్నారులు ఆడుకునేందుకు ఈ పార్క్‌కు వస్తుంటారు. అయితే పార్క్‌లో ఉన్న కొంత స్థలా న్ని కబ్జా చేసేందుకు పలువురు ప్రయత్నం చేస్తున్నారని చిన్నారులు లేఖలో పేర్కొన్నారు. కబ్జాపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాలు తెలపాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీ, కలెక్టర్‌కు పురపాలక సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ మార్చి 7కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

## జనసంద్రంగా మారిన మేడారం

- దారులన్నీ అటే అన్నట్లుగా ప్రజల కదలిక

**నేటి ఫోకస్ న్యూస్, ములుగు-ఫిబ్రవరి21:** మేడారం జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా అక్కడి జనసందోహం అడుగులు వేస్తున్నారు. నేడు మహాజాతర ప్రారంభం సందర్భంగా సమ్మక్క-సారలమ్మల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. కాగా మేడారం మహాజాతరకు సర్వం సన్నద్ధమైంది. బుధవారం సారలమ్మర రాకతో నాలుగు రోజుల జాతర షురూ అయ్యింది. ఈ మేరకు తెల్లవారుజాము నుంచే తల్లి కొలువైన కన్నెపల్లిలో కార్యక్రమాలు మొదలయ్యాయి. పొద్దున్నే సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి అలికి ముగ్గులతో అలంకరించారు. ప్రధాన పూజారి అయిన కాక సారయ్య పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆదివాసీ పూజారులు రహస్య పూజలు చేస్తారు. ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది. తర్వాత సారలమ్మను (సారయ్య రూపంలో) ఆలయం నుంచి గద్దెల వైపు పూజారులు తీసుకొస్తారు. రాత్రి పగిడిద్దరాజు, గోవిందరాజులను కూడా గద్దెలపైకి తీసుకొస్తారు. మహాజాతర మొదలవనున్న వేళ మేడారం ఇప్పటికే జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.

## ఉద్యోగ భద్రత కల్పించి ప్రతినెల జీతాలు ఇవ్వాలి



- ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం అందజేసిన మున్సిపల్ తాత్కాలిక ఉద్యోగులు

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** వనపర్తి మున్సిపాలిటీలో తాత్కాలిక విధులు నిర్వహించే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రతినెల జీతాలు ఇవ్వాలని ఎమ్మెల్యే మెగారెడ్డికి తాత్కాలిక ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి గత ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వకుండా అధికారులు తమను ముప్పతిప్పలు పెడుతున్నారని 22 మంది మునిసిపల్ ఉద్యోగులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. నెల నెల జీతాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబ పోషణకు డబ్బులు లేక నరకయాతన అనుభవిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చొరవ తీసుకొని తమ జీతాలు ఇప్పించి తమను అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి భద్రతను ఇవ్వాలని కోరారు.



## అదనపు ఎస్పీగా వీరారెడ్డి

- జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి బాధ్యతల స్వీకరణ

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** వనపర్తి అదనపు (సాయుధ దళాల) ఎస్పీగా ఎస్.వీరారెడ్డి నియమితులయ్యారు. హైదరాబాద్ ఇంటలిజెన్సీలో విధులు నిర్వహించే ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి బాధ్యతలు స్వీకరించారు.

## పురాతన శివాలయంలో శివ స్వాముల మహా పడిపూజ

- ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు
- బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని భక్తితో మానసిక ప్రశాంతత లభిస్తుందని, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అన్నారు. బుధవారం బోయిన్ పల్లి పోస్ట్ ఆఫీస్ సమీపంలోని పురాతన శివాలయంలో శివ స్వాములు నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తితో 40 రోజుల పాటు కఠిన మండల దీక్షను చేస్తూ దైవారాధనలో ఉండడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టింకు గౌడ్, మల్లేష్ యాదవ్, పలువురు శివ స్వాములు పాల్గొన్నారు.

# విరుష్క దంపతుల కుమారుడు కుమారుడు

## ఆశీర్వాదం కావాలంటూ కోహ్లీ పోస్ట్..



**సామాజిక మాధ్యమాల్లో 'అకాయ్'** అనే ఈ పేరు వైరల్ అవుతోంది. ఇది ఎవరి పేరో కాదు, ప్రముఖ క్రికెట్ ఆటగాడు విరాట్ కోహ్లి, బాలీవుడ్ నటి అనుష్క శర్మ దంపతులకు పుట్టిన కుమారుడి పేరు 'అకాయ్' అని పేరు పెట్టారు. వారిద్దరికీ ఇది రెండవ సంతానం, ఇంతకు ముందు వారికీ ఒక పాప, ఆమె పేరు వామిక. తమకి ఫిబ్రవరి 15న బాబు పుట్టాడని, అతనికి అకాయ్ అని పేరు పెట్టామని, ఆ బాబుకి అందరి ఆశీర్వాదాలు కావాలని సామాజిక మాధ్యమం ద్వారా వారిద్దరూ చెప్పారు. అయితే తమ ప్రైవేట్ లైఫ్ కి ఎవరూ భంగం కలిగించకూడదు అని కూడా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇంతకీ అకాయ్ అంటే అర్థం ఏమిటి అనేది చాలామందికి కలిగే ప్రశ్న. ఎవరికీ వారు ఆ పదానికి అర్థం ఏమిటనేది వెతుకుతూనే వున్నారు. కొందరు అకాయ్ అంటే శరీరంలేనివాడు అని అర్థం వస్తుందని అంటున్నారు. అలాగే టర్కీ భాషలో 'అకాయ్' అంటే ప్రకాశించే చంద్రుడు అని కూడా అర్థం ఉందని అంటున్నారు. అందుకే తమ కుమారుడికి ఈ పేరు పెట్టారని కూడా కొందరి చర్చ. ఇక సంస్కృతంలో ఈ 'అకాయ్' అంటే అమరుడు, చిరంజీవి అని కూడా అర్థం వుంది అని అంటున్నారు. అకాయ్ అంటే అపరిమిత శక్తి అని కూడా ఒక అర్థం వుంది అంటున్నారు. అలాగే అకాయ్ పేరులో అనుష్కాలోని 'అ', కోహ్లి నుంచి 'క' తీసుకున్నారు అని కూడా ఒక వాదన వినిపిస్తోంది. అయితే 2021లో వీరికి పుట్టిన పాపకి వామిక అని పేరు పెట్టారు, ఆ పేరుకి అర్థం దుర్గామాత అని. ఇప్పుడు 2024లో అకాయ్ పుట్టాడు, అర్థం అందరూ వెతుకుతున్నారు. కానీ ఈ పేరు తామెందుకు పెట్టామో వారే తరువాత వివరణ ఇస్తారేమో చూడాలి. అనుష్క, విరాట్ ల వివాహం 2017లో జరిగింది.



# నిఖిల్ దంపతులకు పేరెంట్స్‌గా ప్రమోషన్

## చిన్నారిని ముద్దాడుతూ ఫొటో పోస్ట్..



**నిఖిల్, పల్లవి దంపతులు** పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. నిఖిల్ భార్య పల్లవి పండంటి బాబుకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా నిఖిల్ సంతోషం వ్యక్తం చేస్తూ.. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన నిఖిల్ అభిమానులు, ప్రేక్షకులు నిఖిల్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. నిఖిల్ ప్రస్తుతం పాన్ ఇండియా హీరోగా గుర్తింపును పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన చేస్తున్న ప్రాజెక్ట్స్ చాలా వరకు పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. అలాగే ఇప్పుడున్న యంగ్ హీరోలలో నిఖిల్ ప్రత్యేక స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. 'కార్తికేయ 2' సినిమాతో ఆయన పాన్ ఇండియా హీరోగా మారారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు' అనే మరో వినూత్న చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో కత్తులు, యుద్ధాలు, గుర్రపు స్వారీ.. ఇలాంటి వన్నీ ఉంటాయనేలా ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు చూస్తుంటే తెలుస్తోంది. ఈ సినిమాతో పాటు ఆయన మరో రెండు మూడు సినిమాలు కమిటై ఉన్నారు.అంతకుముందు తను తండ్రి కాబోతోన్న విషయాన్ని తన భార్య సీమంతపు ఫొటోని షేర్ చేసి మరీ చెప్పిన నిఖిల్.. ఆ తర్వాత పుట్టబోయే బిడ్డ కోసం డైపర్ క్లాస్‌లు నేర్చుకుంటున్నట్లుగా మరో పిక్‌ని షేర్ చేశారు. దీంతో.. ఎప్పుడెప్పుడు గుడ్ న్యూస్ వస్తుందా అని నిఖిల్ ఫ్యామిలీ అండ్ ఫ్యాన్స్ ఎంతగానో వేచి చూస్తున్నారు. ఆ సంతోషకరమైన సమయం వచ్చేసింది. నిఖిల్, పల్లవి దంపతులు పేరేంట్స్‌గా ప్రమోషన్ పొంది.. మరో నూతన స్టేజ్‌కి చేరుకున్నారు.



# నటుడిగా వస్తున్న శ్రీకాంత్ ఓదెల తమ్ముడు శశి

**నానితో 'దసరా' సినిమా** చేసిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఆ సినిమాతో అందరికీ సుపరిచిత వ్యక్తి అయ్యారు. ఇప్పుడు అతని తమ్ముడు శశి ఓదెల చిత్ర పరిశ్రమలోకి ఆరంగేట్రం చేస్తున్నాడు. అయితే దర్శకుడిగా కాకుండా నటుడిగా పరిచయం అవుతున్నాడు. అదే 'దసరా' సినిమాలో నానితో పాటు చేసిన దీక్షిత్ శెట్టి కి కూడా మంచి పేరొచ్చింది, నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆ దీక్షిత్ శెట్టి, శ్రీకాంత్ ఓదెల తమ్ముడు శశి ఓదెల కథానాయకులుగా ఓ సినిమా రాబోతోంది. ఈ సినిమాకి దర్శకుడు కె.కె, నిర్మాత సుధాకర్ చెరుకూరి. ఈ సినిమా నేపధ్యం 90ల నాటి ఒక ప్రత్యేకమైన కథాంశంతో పీరియాడికల్ క్రైమ్ డ్రామాగా నిర్మిస్తున్నారు. ఈ చిత్ర నిర్వాహకులు కొన్ని రోజుల క్రితం ఈ చిత్రానికి సంబంధించి కాన్సెప్ట్ గ్లింప్స్‌తో ఈ సినిమాని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అధికారికంగా ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మొదలెట్టారు. దీనికి 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రత్యేక అతిధిగా వచ్చి ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అలాగే ఈ చిత్ర టైటిల్ 'ఐఏఖి: కింగ్ - జాకీ - క్వీన్' గా కూడా ప్రకటించారు. ఈ చిత్రంలో కింగ్‌గా దీక్షిత్ శెట్టి, జాకీగా శశి ఒదెలా, క్వీన్‌గా యుక్తి తరేజా కనిపించబోతో న్నారు. అందుకే ఈ చిత్రానికి ఐఏఖి కింగ్ - జాకీ - క్వీన్ అనే టైటిల్‌ను పెట్టారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ టైటిల్ గ్లింప్స్‌తో సినిమాలోని ముఖ్య పాత్రలను పరిచయం చేశారు. రెండు తుపాకులు, గులాబీలతో ఈ మూవీ టైటిల్‌ను ప్రజెంట్ చేయడంతో ఈ మూవీ కథ ఎలా ఉండబోతోందో హింట్ ఇచ్చేశారు. పూర్ణచంద్ర తేజస్వి సంగీతం, నాగేష్ బానెల్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.

# అవార్డు అంటే ఎంతో ఇష్టం: షారూఖ్ ఖాన్

**దాదా సాహెబ్ ఫాల్కే** ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది.. ఈ అవార్డ్ అంటే నాకు ఎంతో ఇష్టమని బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ అన్నారు దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024 అవార్డుల కార్యక్రమం మంగళవారం రాత్రి ముంబైలో ఘనంగా జరిగింది. భారత సినీ ప్రముఖులతో పాటు బాలీవుడ్ సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఇక ఈ అవార్డుల్లో గత ఏడాది విడుదలైన 'జవాన్', 'యానిమల్' చిత్రాలు పోటీ పడ్డాయి. 'జవాన్' లో నటనకు గాను ఉత్తమ నటుడిగా షారుక్ అవార్డు అందుకోగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన నయనతార ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు. ఇక 'యానిమల్' సినిమాతో కలెక్షన్ల వర్షం కురిపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఉత్తమ దర్శకుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు.

